



'తిరంగా' ర్యాలీల సందడి



అత్తాపూర్‌లో యాత్రలో పాల్గొన్న బీజేపీ నాయకులు,



కేశవ్‌నగర్‌కాలనీలో జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న బీజేపీ నేత మల్లారెడ్డి తదితరులు

అత్తాపూర్: ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకురాలు కొమిరెడ్డి ఉమామహేశ్వరిరెడ్డి అన్నారు. రాంబాగ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి తిరంగా యాత్రను నిర్వహించారు. యాత్ర హుడా కాలనీ, పాండురంగానగర్ బస్తీలలో కొనసాగింది. దేశభక్తి గీతాలు, పాటలు పాడుకుంటూ, నాట్యం చేసుకుంటూ నినాదాలతో దేశభక్తిని పెంపొందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, అల్లం కవిత, అపర్ణ, పద్మమ్మ, చంద్రకళ, లీలాబాయి, మీనాక్షి, యువరాజ్, జె.సునీల్, ఆకాష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

◆ అత్తాపూర్ డివిజన్ కేశవనగర్ కాలనీలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా ఇంటింటికీ జాతీయ జెండాను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధులను ఆదర్శంగా తీసుకొని వారి స్ఫూర్తితో వారు చూపినబాటలో పయనించాలని పిలుపునిచ్చారు. ప్రణవ భక్త సమాజం అధ్యక్షులు మోంద్ర నర్సింహ్మా, సులిగె వెంకటేష్, సాబాద విజయ్‌కుమార్, సాయియాదవ్, లంబాడీ వెంకటేష్, సూరంపల్లి మల్లేష్‌యాదవ్, రాజుగౌడ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



హుడాకాలనీలో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకురాలు ఉమామహేశ్వరిరెడ్డి తదితరులు



శివరాంపల్లి గ్రామంలో యాత్రలో పాల్గొన్న నాయకులు

అత్తాపూర్‌లో...

బీజేపీ అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి కొమురయ్య హాజరయ్యారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాడం సుధాకర్, జయానంద్‌రెడ్డి, కిరణ్‌చారి, ప్రధాన కార్యాదర్శి రావుల జగన్, వెంకట్‌రెడ్డి, వాసు, డివిజన్ కార్యదర్శి లక్ష్మీకాంత్‌రెడ్డి, శివరాజ్‌గౌడ్, రాము, నరేష్, వినోద్, శశికాంత్‌శర్మ, విమల్‌శర్మ, సతీష్, శ్రీను, అఖిల్, రాకేష్, భరత్, ప్రవీణ, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

శివరాంపల్లి గ్రామంలో...

రాజేంద్రనగర్: బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమాన్ని శివరాంపల్లి గ్రామంలో గురువారం నిర్వహించారు. హర్ ఘర్ తిరంగా యాత్ర కన్వీనర్ హరికిషన్, జి.బాబురావు, సోల్జర్ రెడ్డి, వనితారెడ్డి, జనరల్ సెక్రటరీ ఎస్.రాజశేఖర్ రెడ్డి, రాహుల్ రెడ్డి, మల్లేష్ చారి, రజనీకాంత్, తిరుమలేష్, వెంకటేశ్, శ్రీనివాస్ రెడ్డి, సరితా రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, సన్నీ రెడ్డి, పద్మావతి, రాకేశ్ గౌడ్, అంబికా, యాదయ్య, రమాకాంత్, గణేష్, ప్రకాశ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.







ఘనంగా విగ్రహప్రతిష్ఠాపన పూజలు

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ సాయిబాబానగర్‌లో శ్రీ శివ అభయాంజనేయ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు గురువారం జరిగాయి. బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆలయ కమిటీ సభ్యులతో కలిసి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు, స్థానిక నేతలు సంతుగౌడ్, మధుసూదన్‌రెడ్డి, టి.చిన్న,రమేష్‌రెడ్డి, రాజాలింగం, మదన్, ఎన్ను శంకర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాఠశాలకు కార్పొరేటర్ వితరణ

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ డివిజన్ ఎర్రబోడ ప్రైమరీ స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం గురువారం రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్ స్మార్ట్ ఎల్ఈడీ టీవీ, సౌండ్ సిస్టంను స్కూల్ హెడ్ మాస్టర్ సమక్షంలో అందజేశారు. హెడ్ మాస్టర్ అభ్యర్థన మేరకు కార్పొరేటర్ దంపతులు స్మార్ట్ ఎల్ఈడీ టీవీ, సౌండ్ సిస్టంను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అర్చన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలలో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదివించాలని కోరారు. దాతలు ముందుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహకారం అందించాలన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి, జీవన్‌దాస్, సూర్య ప్రకాశ్ రెడ్డి, రాజేశ్, గిరిబాబు, ప్రేమ్‌రాజ్, రాహుల్, రాము చారి పాల్గొన్నారు.

పండగల విశిష్టతను వివరించాలి

మణికొండ: ప్రకృతి, సంస్కృతి, సంప్రదాయాలకు నెలవుగా ఉండే హిందువుల పండగల విశిష్టతను ప్రతి ఒక్కరికీ తెలిసేలా వాటి ఉత్సవాలను నిర్వహించాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె. నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణారెడ్డి అన్నారు. మణికొండ పీఎం శ్రీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రాధాకృష్ణుల వేషధారణల్లో ఆకట్టుకున్నారు. ఉత్సవాలను ప్రారంభించిన వారు మాట్లాడుతూ... ప్రతి పండగకు ఒక విశిష్టత ఉందని, రాబోయే రోజుల్లో వాటిని ఇలాగే జరుపుకోవాలన్నారు. నాయకులు బి.శ్రీరాములు, ప్రధానోపాధ్యాయుడు రశరథ్ నాయక్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'రెడీమిక్స్' కాలుష్యాన్ని అరికట్టండి

మణికొండ: చుట్టూ నివాసాలు ఉన్న చోట హెచ్‌ఎండీఏ రెడీమిక్స్ ప్లాంట్‌కు అనుమతి ఇవ్వటంతో ప్రజలు దాని నుంచి వచ్చే కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారని, దాన్ని వెంటనే నివారించాలని మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని సిటిజన్స్ కౌన్సిల్ సంస్థ ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ డి. ప్రదీప్‌కుమార్‌ను కోరారు. గురువారం ఆయనను కలిసి ఈ మేరకు వారు వినతిపత్రం అందజేశారు. కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మహ్మద్, సంయుక్త కార్యదర్శి బి. ఉపేంద్రనాథ్‌రెడ్డి, సంస్థ ప్రతినిధులు బి. శ్రీధర్, ఎ.నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యవర్తులను ఆశ్రయించొద్దు

మణికొండ: ఆర్టీఏ సేవలు పొందేవారు మధ్యవర్తులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుని కార్యాలయానికి వచ్చి సేవలు పొందాలని రవాణా శాఖ రంగారెడ్డి జిల్లా కమిషనర్ సదానందం పేర్కొన్నారు. రవాణా శాఖలో ప్రభుత్వం కొత్త సాఫ్ట్‌వేర్ అయిన వాహన సారథిని గురువారం నుంచి అమలు చేసి మొదటి లెర్నింగ్ లైసెన్స్‌ను దరఖాస్తుదారునికి మణికొండ కార్యాలయంలో అందించారు. ఎంవీఐ కృష్ణవేణి, అడ్మినిస్ట్రేషన్ అధికారులు హేమంత్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో డ్రైవింగ్

రాజేంద్రనగర్: డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో పట్టుబడిన 13 మందిని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు ఉప్పర్‌పల్లి కోర్టు న్యాయమూర్తి ముందు గురువారం ఉదయం హాజరుపరిచారు. 13 మందిలో ఆరుగురికి రెండు రోజుల పాటు జైలు శిక్ష, జరిమానా విధించగా... ఏడుగురికి ఒక రోజు సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. దీంతో ఏడుగురిని రాజేంద్రనగర్ డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ, ఇన్‌స్పెక్టర్ రాజు ఆరాంఘర్ చౌరస్తా వద్ద విధులు నిర్వహించేలా ఆదేశించారు. ప్ల కార్డులను పట్టుకొని వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ బాలాజీ మాట్లాడుతూ... మద్యం తాగి వాహనాలను నడపవద్దన్నారు. వాహనాలను నపడంతో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

బండ్లగూడ: హిమాయత్ వరద గేట్లను ఎత్తడంతో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్ అన్నారు. గురువారం కిస్మత్‌పూర్‌లోని ఈసీ వాగు ప్రాంతాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వరద నీటి ప్రవాహం అధికంగా ఉందని ఈ నీటిలో మొసళ్లు అనేకం ఉంటాయన్నారు. ప్రజలు ఒడ్డున కూర్చోవడం ప్రమాదకరమన్నారు. దూరం నుంచే నీటి ప్రవాహాన్ని చూడాలన్నారు. చేపలు పట్టేందుకు వచ్చే వారు సైతం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి ఉధృతి ఎక్కువ అవుతున్న నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వినాయక చవితి నేపథ్యంలో గణనాథుల విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వచ్చే అందరూ అప్రమత్తత, జాగ్రత్త ఎంతో అవసరమన్నారు.









